# “నీ యింటిని గూర్చిన ఆసక్తి”

# (2:12-22)

విపత్కరమైన వార్తలలోని కథలు మనలను ఎంతగానో బాధించుతూ, మన జీవితాల్లోని యితర పరిధుల్లోనికి సహా చిందుతూ ఉంటాయి. మన అభిమాన వీరులు లేక గౌరవింపబడే నాయకులు డ్రగ్స్ వేసికొనడానికి గాని, అవినీతి వ్యాపార లావాదేవీలకు గాని, అసభ్యమైన ప్రవర్తనకు గాని, లేక సామాజికపు బలత్కారానికి గాని పూనుకున్నారని నేరారోపణ చేయబడితే మనం కలత చెందుతాం. మన భార్యలా, పిల్లలా, సోదరులా, అక్కచెల్లెళ్ళా, లేక మనమేనా, – అలా చేసేవారిని మనం ఎవరినైనా ఎరుగుదుమా అని ఆశ్చర్యపడతాం! ఈ కారణాన్ని బట్టి, మనం బాగుగా ఎరగాలని కోరుకునే ప్రజలతో ఆయా పరిస్థితులను మనం అనుభవింపవలసి వస్తుందనేది ప్రాముఖ్యం. వివాహాలను కుదుర్చుకునే యూనివర్సిటీ విద్యార్థులతో పని చేస్తూ, కాబోయే భార్య లేక భర్తను గూర్చి తొందరపడి నిర్ణయం తీసికోవద్దని నేను వారికి తరచుగా జ్ఞాపకం చేస్తాను. జీవితం సజావుగా సాగేటప్పుడు, సాగనప్పుడు కూడా వారు ఒకరినొకరు చూచుకోవలసి యుంటుంది. వారు విశ్రాంతి పొందుతున్నప్పుడు, అలసిపోయినప్పుడు కూడా చూచుకోవాలి. విజయవంతంగా ఉన్నప్పుడు, విఫలులౌతున్నప్పుడు ఒకరినొకరు చూచుకోవాలి. ఎందుకంటే, అనేకమైన పరిస్థితులలో ఒకరినొకరు చూచుకున్నప్పుడు మాత్రమే నిజంగా ఆ వ్యక్తి ఎవరో మనకు తెలిసే అవకాశముంటుంది.

యేసును మరియొక పరిస్థితిలో చూడడానికి యోహాను 2:12-22 మనకు అవకాశ మిస్తుంది. ఈసారి కానాలోని వివాహపు దృశ్యం కంటె ఎక్కువ చోటు, అధికంగా భయపెట్టేది, అధికంగా ఎవరిని నిర్దేశింపనిది. ఈ లేఖన భాగము మనలను యూదా మత విశ్వాసానికి కేంద్రమైయున్న యెరూషలేముకు తోడుకొనిపోతుంది. తరువాత యేసును సిలువ మరణానికి అప్పగింపబోయే చోటు అదే. దేవుని కుమారుడని చెప్పుకొంటున్న ఆయనను మరొక కోణంలోనుండి చూడడానికి యిది వీలు కలిగిస్తుంది. ఇంతకు ముందు ఆయనను ఎరిగిన దానికంటె ఎక్కువగా ఎరిగే అవకాశం ఈ లేఖన భాగం కలిగిస్తుంది.

### ఆయన ధైర్యాన్ని మనం చూస్తాం (2:12-16ఎ)

ఈ సంఘటనలు పస్కా పండుగ సమయంలో జరిగాయి (2:13). ప్రతి యూదుడు సంవత్సరానికి హాజరు కావలసిన మూడు పండుగలలో యిది యొకటి. మోషే కాలంలో ఐగుప్తు దాస్యంనుండి ఇశ్రాయేలీయులు విడిపింపబడిన సంగతిని, యూదా జనాంగంగా

వారు ఎలా ఉనికిలోనికి వచ్చిన సంగతి జ్ఞాపకం చేసికొనడానికి అది జరిగింపబడుతుంది. పస్కా కొరకు జనులు కూడి వచ్చినప్పుడు, యెరూషలేము యొక్క జనాభా తనకున్న పరిమాణం కంటె అనేక రెట్లు అధికమై – పొర్లి పారుతున్నట్టుంటుంది. జన సమూహాలు జనులను ఉత్తేజపర్చుతూ ఉంటాయి. సంవత్సరాలు గడిచేకొద్దీ, రానున్న మెస్సీయా వస్తాడనే ఆశలు పస్కా పండుగ సమయాల్లో రేకెత్తించబడతాయి.[1] "మెస్సీయా ఈ సంవత్సరం వస్తాడా?" అని జనులు ఒకనినొకడు అడుగుకొంటూ ఉంటారు. ఏదో ఒక కారణాన్ని బట్టి, ఆయన పస్కా సమయంలో వస్తాడని వారు ఊహించేవారు!

యేసు యెరూషలేము వచ్చినప్పుడు ఉన్న దేవాలయం ఇశ్రాయేలీయుల చరిత్రలో మూడవది. సొలొమోను, జెరుబ్బాబెలు అనేవారు కట్టించిన దేవాలయాల తరువాత, అప్పుడున్నది హేరోదుచేత కట్టింపబడిన దేవాలయంగా చెప్పబడేది. మహా హేరోదు ఆ దేవాలయ నిర్మాణానికి బాధ్యుడు. ఈ సమయంలో యేసు దేవాలయంలో ప్రవేశించినప్పుడు, అది 46 సంవత్సరాలుగా నిర్మాణంలోనే ఉంది (2:20). అది యింకా 35 ఏండ్లవరకు, అంటే క్రీ. శ. 64వరకు పూర్తికాదు. దేవాలయపు భూములు వాస్తవానికి పెద్ద ప్రాంగాణాలతో కూడినవై, వాటి గోడలు దేవాలయానికి మార్గం చూపుతాయి.[2] దేవాలయపు భూమిలోనికి ప్రవేశించినప్పుడు వచ్చే మొదటి భాగం అన్యజనుల ప్రాంగణం. ఈ ప్రాంతంలోనికి ఎవరైనా ప్రవేశింపవచ్చు. దీనిని దాటి స్త్రీల యొక్క ప్రాంగణం ఉంటుంది. అక్కడికి యూదులు మాత్రమే ప్రవేశించాలి. తరువాత గుమ్మం ఇశ్రాయేలీయుల ప్రాంగణంలోనికి నడిపిస్తుంది. అక్కడికి పురుషులైన యూదులు మాత్రమే వెళ్లతారు. చివరిగా, యూదుల్లో యాజకులు మాత్రమే ప్రవేశించే స్థలముంటుంది. "దేవాలయం" అనగానే భవనంలో ఈ ప్రాంతమని మనలో ఎక్కువమంది తలంచుతారు.

ప్రతివారు ప్రవేశించగలిగిన స్థలం అన్యజనుల ప్రాంగణమైయున్నందున, యిక్కడ వ్యాపారులు, రూకలు మార్చువారు తమ దుకాణాలను ప్రారంభించారు. చాల దూర ప్రాంతాలనుండి వచ్చే ఆరాధకులకు గొఱ్ఱెలు, పావురములు, ఎడ్లు అమ్మకం బహు జోరుగా సాగుతోంది. ఇరవై ఏండ్లు పైబడిన ప్రతి యూదుడు దేవాలయపు పన్ను కట్టవలసి ఉంటుంది. అది రూకలు మార్చేవారికి దేవాలయపు భూముల్లో వ్యాపార అవకాశాన్ని కలిగించింది. ఇదంతా కలిసి చాలా శబ్దం, ఎక్కువైన చిందరవందర కలిగించింది. అయితే వచ్చిన జనులందరు దానినంతటిని మామూలుగా అంగీకరింపవలసి వచ్చేది. అప్పుడు యేసు వచ్చాడు.

యేసు దేవాలయంలో ప్రవేశించినప్పుడు అక్కడ జరిగేదంతా ప్రతివాడు చూచేదానికి భిన్నంగా ఆయన చూచాడు. ఇందు విషయమై యోహాను యిలా వ్రాశాడు,

> త్రాళ్లతో కొరడాలు చేసి, గొఱ్ఱెలను, ఎడ్లనన్నిటిని దేవాలయములోనుండి తోలివేసి, రూకలు మార్చువారి రూకలు చల్లివేసి, వారి బల్లలు పడద్రోసి పావురములు అమ్మువారితో – వీటిని ఇక్కడనుండి తీసికొనిపొండి; నా తండ్రి యిల్లు వ్యాపారపుటిల్లుగా చేయకుడని చెప్పెను (2:15, 16).

మత్తయి, మార్కు, లూకా అనేవారు దేవాలయాన్ని శుద్ధీకరించిన సంఘటనను గూర్చి

సూచించినప్పుడు, దేవుని ఆలయాన్ని "దొంగల గుహగా"[3] చేశారని యేసు వ్యాపారులకు ఆక్షేపణ తెలుపుతూ, అన్యాయపు వ్యాపారానికి ఆయన కోపించినట్టు సూచించారు. యోహానైతే, దేవాలయంలో ఏ వ్యాపారం ఉండడాన్నైనా యేసు ఆక్షేపించినట్టు సూచించాడు. దేవాలయము ప్రార్థనా యిల్లుగా చిత్రింపబడింది. సకల దేశాలనుండి వచ్చిన జనులు దేవుని ఆరాధించగల చోటుగా ఆలయం ఉద్దేశింపబడింది. ఆత్మ సంబంధమైన ప్రార్థనా స్థలంగా కాకుండ ఒక మార్కెట్ స్థలంగా వారు మార్చినట్టుగా యేసు చూచాడు. ఆ పరిస్థితిని ఆయన అదుపులోనికి తీసికొని ఆ వర్తకులను జంతువులను దేవాలయంనుండి తోలివేసినప్పుడు ఉద్రేకము కలిగించెడువాడుగా, భీతిని కొల్పేవాడుగా సహా కన్పించియుండవచ్చు.

కోపమనేది జీవిత విధానంగా ఉండకూడదని – కోపాన్ని ప్రభువైన యేసు – అపొస్తలుడైన పౌలులు ఖండించారు;[4] అయితే ఈ సందర్భంలో ఆయనకు కోపం వచ్చింది – అయినా పాపం చేయకుండా ఆయన కోపపడగలిగాడు.[5] కోపం యొక్క ఈ రెండు రకాల్లో ఉన్న వ్యత్యాసమేమి? అందులో ఒకటి మానవ బలహీనతతో, భద్రతా లేమితో, లేదా విసుగుతో వచ్చేది. మరోవైపు, దైవికమైన కోపమనేది యితరులు బాధింపబడినప్పుడు గాని లేదా, యితరుల కార్యాలనుబట్టి దేవునినుండి దూరమవుతున్నప్పుడు గాని వచ్చేది. అక్కడ జరిగే కార్యకలాపాలు జనులను దేవునినుండి దూరం చేస్తున్నాయి, అలాటిది సహింపకూడనిదై ఉంది!

మనం ఆరాధనకు కూడివచ్చినప్పుడు మనం మన సోదర సోదరీమణులను ఎలా ట్రీట్ చేస్తామనేదానితో ఆ దేవాలయం వద్ద జరిగే దృశ్యాన్ని వర్తింపజేసికోవచ్చు. ప్రత్యేకించి వ్యాపారపు సొంతగాండ్రుగాని, మెడికల్ డాక్టర్స్‌గాని వచ్చినప్పుడు ఆరాధనకు ముందు ఆరాధనకు వెనుక జనులు వారిని ప్రశ్నలడగడం నేనెరుగుదును. వారు "ప్రార్థనా మందిరానికి" రాగోరతారు అయితే "వ్యాపారపు యిల్లును వారు కనుగొనడానికే చూస్తారు." ప్రతి ఒక్కరు నిరాటంకంగా ఆరాధన చేయగలుగునట్లు సంఘ కూడికలకు వెలుపల వ్యాపారాన్ని ఉంచాలని మనం అప్పుడప్పుడు జ్ఞాపకం చేయబడవలసినవారమై ఉంటాం.

మన జీవితాల్లో, దేవాలయంలో ప్రభువు యొక్క ప్రవర్తనను మనకు వర్తింప జేసికొనడానికి, ఈ క్రింది ప్రశ్న అడుగుకొనవలసి ఉంటుంది: "ప్రభువైన యేసుకు కోపం వచ్చే పరిస్థితుల్లోనే నేను కోపపడతానా?" ప్రభువుకు కోపం కలుగని పరిస్థితుల్లో మనం కోపగించుకొనడం, దేవాలయాన్ని శుద్ధిచేయడం వంటి ఆయనకు కోపం తెప్పించే పరిస్థితులను మనం పట్టించుకోనట్టు ఉండడం అనే శోధన మనకు కలుగవచ్చు. యేసు యొక్క కోపము తగినది, నిశ్చయమైనది మరియు కేంద్రీకరించబడినది. అది ఎల్లప్పుడు ప్రేమనుండి పుట్టుకొని వచ్చేది, ఇతరుల క్షేమం కొరకు నడిపింపబడేది.

మనలో ఎక్కువ మందికి కోపం సమస్యగా మారుతుంది. మనలో కొందరి జీవితాల్లో చాల ఎక్కువగా తప్పుడు రకమైన కోపం ఉంటుంది. ఇతరులకు దైవికమైన కోపం లేకపోవడం. ఉదాహరణకు, స్వలింగ సంపర్కులను ప్రోత్సహించే విషయంలో కోపం రావాలి. 1990 యు. ఎస్ ఎన్నికల్లో 90 శాతం పురుష సంయోగులుగా చెప్పుకునేవారు పాల్గొన్నారు, యేసును అనుసరిస్తున్నామనేవారు 35 శాతం మాత్రమే పాల్గొన్నారు.

ఈలాటి పరిస్థితి దైవికమైన కోపంలేని పరిస్థితిని సూచిస్తుంది.

నిర్లక్ష్యం చేయబడిన పిల్లల విషయం ఏమి? వారి దుస్థితి నీ హృదయాన్ని పగులగొట్టి, వారికి సహాయం చేసేలా నీకు కోపం పుట్టుతుందా? ఇటీవల జేమ్స్ డాబ్‌సన్ మన నాగరికతలో కొన్ని నిరీక్షణకు ఆధారమైన మార్పులను గూర్చి మాట్లాడాడు. మునుపటి తరము వారికంటె నేటి తరపు యువకులు విడాకులకు వ్యతిరేకంగా ఉన్నారట – తమ తల్లిదండ్రులు తమ్మును అశ్రద్ధ చేసినందున బాధపడినవారై వారు ఈ తీర్మానానికి వచ్చినట్టున్నారు! వారి కోపము నిశ్చయమైన ఉద్దేశాన్ని నెరవేర్చుతుంది.

రాజ్యముల మీద సాతాను యొక్క శక్తిని గూర్చిన వాస్తవమేమి? నీవు యుద్ధాన్ని వ్యాధిని, ఆకలి చావులను అవసరతలను గూర్చి విన్నప్పుడు, నీవు నేరుగా వెళ్లిగాని, లేక ఆ పనిలో ఉన్నవారిని బలపరచిగాని సహాయపడునంతగా ఆ పరిస్థితి నీకు కోపం తెప్పిస్తుందా? నీవు మెదలక కూర్చుండి సాతాను తన పనిని జరిగిస్తూ ఉంటే చూస్తూ ఊరకుంటావా?

అల్పంగా కాదు, స్వప్రయోజనం కొరకు కాదు, లేక ఎక్కువగా విసుగు చెంది కాదు – కాని లోకం బాధింపబడే తీరును బట్టి – (కీడులో మేలు చేయడానికి గాను) – దేవుడు మనలను కోపం వచ్చే ప్రజలనుగా చేయును గాక. ప్రేమించునంతగా ఆయన మనకు కోపం పుట్టించును గాక!

## ఆయన సమత్వపు భావనను మనం కనుగొంటాం

## (2:16బి, 17)

కార్లు నిలబెట్టబడిన స్థలానికి వెళ్లి వేరే బండిచేత చొట్ట చేయబడిన కారును చూడడం ఒకవంతు; చొట్టబోయిన కారే నాదైయుండడం మరొకవంతు! బీరు సీసాలు ఒకరి యింటి ముందుకు తోయబడి ఉడడం నేను చూచింది ఒకవంతు; అవే నాయింటి ముందుకు త్రోయబడినట్టు కనుగొనడం మరోవంతు! పార్కులోని బల్లను పగలగొట్టడం చూచినప్పుడు కలిగే బాధ కొంత; మనకు చెందని వాటి విషయంలో మనం ఎక్కువ శ్రద్ధ తీసికోము. అయితే మన సొంత సొత్తుకు ఏదైనా జరిగితే ఎంతో ఎక్కువగా దాన్ని మనస్సుకు తీసికొంటాం.

దేవుని ఆలయం దుర్వినియోగం చేయబడుతున్నప్పుడు, యేసు చూచి దానిని ఆయన స్వంతగా తీసికొన్నాడు. “నా తండ్రి యిల్లు” అని యేసు దానిని గూర్చి పలికాడు (2:16). ఆయనకు అది కేవలం యూదుల దేవాలయం కంటె మిన్నయైనది లేక యెరూషలేములో ఉన్న మరొక ప్రజా భవనం కంటె మిన్నయైనది; అది ఆయన తండ్రి యిల్లు. అక్కడ జరుగుతున్నవాటి విషయమై ఆయన ఎంతగా కలతచెందాడంటే, “నీ యింటినిగూర్చిన ఆసక్తి నన్ను భక్షించియున్నది” అనే కీర్తన. 69:9లోని లేఖన భాగాన్ని ఆయన శిష్యులు సహితం జ్ఞాపకం చేసికొన్నారు. “భక్షించుచున్నది” అంటే “తింటుంది” అనేది భావం. దేవాలయము యొక్క పవిత్రతను చెరపడమంటే “యేసును సజీవంగా తినడమే”నని అమెరికావారి భాష అంటుంది. అది యేసుకు ప్రజా భవనం కంటె మిన్నయైనది; అది

ఆయన తండ్రి యిల్లు!

దేవాలయం వద్ద జరిగిన దానిని తనకు స్వంతమైనట్టుగా యేసు తీసికొన్న వాస్తవం. యేసు తనను తాను ఎలా అర్థం చేసికొన్నాడో దానికి మరొక సూచనయై ఉంది. "నా తండ్రి యిల్లు" అని ఆ వ్యాపారులతో బిగ్గరగా మాట్లాడినప్పుడు, "నేను దేవుని కుమారుడనని" ఆయన ఆ మాటల్లో చెప్పుతున్నాడు. తన సువార్త అంతంలో యోహాను మనం నమ్మవలసిందని చెప్పే సంగతి యిదే (20:31).

"దేవుని విషయాలలో నన్ను నేను ఎంతవరకు గుర్తింపజేసికొంటాను?"; "ఈ ప్రపంచాన్ని నా తండ్రి ప్రపంచంగా నేను ఎంచుతానా?"; "నేను సంఘాన్ని నా తండ్రి చిత్రించిన సంఘంగా ఆదరిస్తానా?"; "సువార్త వ్యాపకం చేసే పని నా తండ్రి పనిగా నేను ఎంచుతానా?" అని నిన్ను నీవే ప్రశ్నించుకో. తన తండ్రికి ముఖ్యమైన దేని విషయంలోనైనా దేవుని బిడ్డ పట్టీపట్టనట్టు ఉండకూడదని దేవాలయంలో యేసు ప్రత్యక్షపరచాడు.

## ఆయన కార్య దృష్టిని మనం చూస్తాం (2:18-22)

దేవాలయం వద్ద ప్రభువైన యేసు కనుపరచిన ఆసక్తితో ప్రతివాడు ఆనందించలేదు. వారి వాడుక క్రమానికి అంతరాయం కలిగించి, వారి వ్యాపార కార్యకలాపాలను అడ్డుకొనడానికి అతనికి ఏమి అధికారముందని వారు నివ్వెరపోయారు. అందును బట్టి, – "నీవు ఈ కార్యములను చేయుచున్నావే; యే సూచక క్రియను మాకు చూపెదవు" (2:18) అని వారు ఆయనను అడిగారు. వారు కోరినట్టు యేసు ఒక అద్భుతాన్ని చేయడానికి బదులు, వారు దేవాలయాన్ని పడగొట్టితే ఆయన దానిని మూడు దినాల్లో లేపుతానని చెప్పాడు (2:19). ఒక్కొక్కటి అనేక టన్నుల బరువుగల రాళ్లచే కట్టబడి గొప్ప ప్రాకారంచే చుట్టబడిన దానిమధ్య నిలిచిన వారికి అవి వెర్రి మాటల్లా వినిపించాయి. ప్రభువైన యేసు దేహాన్ని గూర్చి మాట్లాడినట్టు యోహాను దాన్ని వివరించాడు: అది సిలువ మీద పడగొట్టబడగా, మూడు దినాల్లో దేవుని శక్తిచేత అది లేపబడింది (2:21).

సిలువ మరణము, పునరుత్థానాల తరువాత, తన శిష్యులు ఆయన మాటలను జ్ఞాపకం చేసికొన్నారు. పునరుత్థానము అన్నిటికంటె మహా గొప్ప "సూచక క్రియయై" ఉంది. శిష్యులు లేఖనాలను, యేసు మాటలను "నమ్మినప్పుడు," సూచక క్రియగా దానికై ఉద్దేశింపబడిన ఫలితాలు వచ్చాయి (2:22). ఆ సమయంలో, యేసు జీవితంలోని అనేక సంఘటనలు వారికి గ్రహింపవ్వనారంభించాయి.

## ముగింపు


యోహాను సువార్తను మనం చదువుచుండగా, కథ మనం ప్రారంభించక ముందే పునరుత్థానంతో అది అంతమౌతుందని మనకు తెలుసు. గనుక, యేసు మృతులలోనుండి లేచిన తరువాత ఆయన శిష్యులకు కలిగిన దృష్టితోనే సువార్త రచన మొత్తాన్ని చదువుదాం. అది చదివేటప్పుడు, మొదటి శతాబ్దంలో శిష్యులు ఎలా స్పందించారో నేడు మనం అదే

విధంగా స్పందించాలనేది ఆత్మ యొక్క ఉద్దేశమైయుంది: యేసు దేవుని కుమారుడైన క్రీస్తని నమ్ముదాం; నమ్మి ఆయన నామంలో జీవం పొందుదాం!

---

సూచనలు

[1]అయిదు వేలమందికి అద్భుతంగా ఆహారం పెట్టడం (యోహాను 6:1–15), మరియు క్రీస్తు యొక్క సిలువ మరణం అనే ఈ రెండును పస్కా పండుగ యొక్క ఉత్సాహపు సమయాల్లో సంభవించాయి. [2]క్రింద ఉన్న దేవాలయపు పటాన్ని చూడు. [3]మత్తయి 21:13; మార్కు 11:17; లూకా 19:46. [4]మత్తయి 5:21–24; ఎఫెసీ. 4:25–32. [5]మార్కు 3:5; హెబ్రీ. 4:15.




**దేవాలయపు పటం**